# ప్రజాపక్షం

# జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 19 సెప్టెంబరు, 2026 | పేజీలు : 08

## భీమేశ్వరాలయంలో ప్రభుత్వ విప్ ఆది ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి వారిని, తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో అర్చకులు, ఆది శ్రీనివాస్ కు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ రమాదేవి స్వా మివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేసి, పూలమొక్కను అం దించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆలయ ఉద్యోగ సంఘం ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, దేవస్థాన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఏకాగ్రతకు అల్పాహార కార్యక్రమం

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువుపై మరింత ఏకాగ్రత సాధించేందుకు పాఠశాలల్లో నిర్వహిస్తున్న అల్పాహార కార్యక్రమం దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం కమాన్‌పూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార కార్యక్రమాన్ని పరిశీలించి,విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. విద్యార్థుల ఏకాగ్రతకు అల్పాహారం దోహదంఉదయం పాఠశాలకు వచ్చే విద్యార్థులు అల్పాహారం తీసుకోవడం వల్ల ఆకలి సమస్య లేకుండా చదువుపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.పోషకాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, అభ్యసనసామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రతిరోజూ విద్యార్థులకు అల్పాహారంతో పాటు పాలు,రాగిజావ అందిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు అందించే అల్పాహారం నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహి ... సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి రోజూ అందిస్తున్న అల్పాహారం ఎలా ఉంది, రుచిగా ఉంటుందా, పాలు లేదా రాగిజావ అం దుతున్నాయా తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీ సుకొని కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్య ం, పోషణతో పాటు వారి విద్యాభ్యాసానికి అవసరమైన అనుకూల వాతావరణం కల్పించేందుకు అధికారులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రా జేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, సం బంధిత అధికారులు ,సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ



ప్రజాపక్షం /రాయికల్ : రాయికల్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ విగ్రహాన్ని శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం గౌడ సంఘం లో వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.జన గణనతో పాటు కుల గణన చేసిన రెండవ రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.టిపిసిసిఅధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారం తో కుల సంఘాల బలోపేతానికి, అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.కాటమయ్య రక్షణ కిట్లు గీతా కార్మికుల పాలిట శ్రీరామ రక్ష అన్నారు.గీతా కార్మికుల పెన్షన్ పథకం అర్హులు అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.2ఎకరాల వరకు రైతులకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయని,బీద మధ్యతరగతి రైతులు ప్రజల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుతరావు,మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు,కోల శ్రీనివాస్,రాజి రెడ్డి,రాయికల్ పట్టణ,మండల నాయకులు, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,గౌడ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### నిబంధనలకు అనుగుణంగా

## పరిశ్రమలకు అనుమతి




### కలెక్టర్ గరిమా అగర్వాల్

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ (డీఐపీసీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల, ఆయా శాఖల ఉన్నతాధికారులతో శుక్రవారం నిర్వహించారు. టిజిఐ పాస్, టీ ప్రైడ్ కింద ఎన్ని ధరఖాస్తులు వచ్చాయి అనుమతి కోసం ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి ఏఏ కారణాలతో నిలిచిపోయాయో ఆయా శాఖల ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. టిజి ఐ పాస్ కింద 44, టి ప్రైడ్ కింద 83 ధరఖాస్తులకు అనుమతులు జారీ అయ్యాయని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అనుమతులు జారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజీవ్ కుమార్, స్టేట్ ఫైనాన్స్ కమీషన్ బీఎం అనిల్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సంగీత, ఈడీ ఎస్సీ కార్పోరేషన్ స్వప్న, కమర్షియల్ ట్యాక్స్ అధికారి కిరణ్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎన్‌పిడిసిఎల్, టిజిఐఐసీ, పీసీబీ అధికారులు శ్రీనివాస్, విక్రమ్, కనకజ్యోతి, డిటిసిపిఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాన్ని చేరాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా

**ప్రజాపక్షం/కరీంనగర్ :** జిల్లా లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఆయిల్‌పామ్ సాగును విస్తరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. కరీంనగర్ జి ల్లాలో ఈ ఏడాది వెయ్యి ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో రై తులకు అవగాహన కల్పిస్తూ, పంట సాగు ద్వా రా కలిగే ప్రయోజనాలను వివరించి వారిని ముందుకు తీసుకురావాలని సూచించారు.జిల్లాలో ఆ యిల్‌పామ్ సాగు పురోగతిపై కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం రాత్రి తన ఛాంబర్‌లో ఉద్యానవన శాఖ జి ల్లా అధికారి జగన్మోహన్‌రెడ్డి, ఆయిల్‌ఫెడ్ డిస్ట్రిక్ట్ మేనేజ ర్ చింతల రోహిత్, జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్‌తో సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా సాగు విస్తీర్ణం, రైతులను ప్రోత్సహిస్తున్న విధానం, లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నా రు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో భాగంగా ప్రతి ఎఇఒకు 25 ఎకరాల చొప్పున లక్ష్యాన్ని నిర్దేశించి, రైతులను ప్రోత్సహించేలా చ ర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల వారీగా రైతులతో సమావేశాలు నిర్వహించి ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించాలని సూచించారు. చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో ఆ యిల్‌పామ్ సాగును మరింత విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ రెండు మండలాల్లో ఒ క్కొక్క మండలంలో 50 ఎకరాల చొప్పున ఆయిల్‌పామ్ సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. చిగురుమామిడి మ ండలంలో సుమారు 25 ఎకరాల్లో ఆయిల్‌పామ్ నర్సరీ ఏర్పాటు చే సేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సంయుక్తంగా గ్రామాల్లో పర్యటించి రైతులకు సాగు విధానం, ప్రయోజనాలు, అందుబాటులో ఉన్న ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

## భూసర్వేలో రైతులకు ఇబ్బందులు కలగొద్దు

### కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా



వివరాలు మెయిన్‌లో...

## సిఎంఆర్ బియ్యం సమస్యలు పరిష్కరించాలి



వివరాలు మెయిన్‌లో...

## అభివృద్ధి పనులపై మండల స్థాయి సమీక్ష సమావేశం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా పట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం గ్రామపంచాయతీల అభివృద్ధి పనులపై మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు హాజరై గ్రామాల అభివృద్ధిపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జయరాజ్,ఎంపిడిఓసిహెచ్. గణేష్,తహసీల్దార్ బివిఎస్.వరప్రసాద్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓసిపి 5లో నూతన యంత్రాలు ప్రారంభం

**ప్రజా పక్షం/పెద్దపల్లి :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె ఓసిపి 5 లో శుక్రవారం 6.4 క్యూబిక్ మీటర్ లోడర్, 1 క్యూబిక్ మీటర్ షవల్ యంత్రాలను ఘనంగా ప్రారంభించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షుడు బోగ సతీష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి రామగుండం రీజియన్ ఏజిఎం రమేష్,ఓసిపి 5 ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, గుర్తింపు సంఘం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ లు పాల్గొని ప్రాజెక్టులో యాజమాన్యం ఏర్పాటు చేసిన కొత్త యంత్రాలను ప్రారంభించారని, ఎఐటియుసి కృషి వల్ల యాజమాన్యం ఓసిపి 5 లో కొత్త యంత్రాలు తెప్పించి ప్రారంభించినందుకు సింగరేణి యాజమాన్యానికి ఎఐటియుసి తరపున అభినందనలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఓసిపి 5 ప్రాజెక్టు మేనేజర్ అనిల్ గబాలే, ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, సహాయ కార్యదర్శి మాదన మహేష్,ఎఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి జి. ప్రభుదాస్,ప్రాజెక్టు ఇంజనీర్ శైలేంద్ర కుమార్,అలాగే ఓసిపి5 కి చెందిన అధికారులు,యూనియన్ నాయకులు,కార్మికులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సభకు తరలిరావాలి

**ప్రజాపక్షం/ముత్తారం:**ఈ నెల 27న యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న 9వ తెలంగాణ ఉద్యమకారుల వార్షికోత్సవ సభకు ముత్తారం మండలం నుండి ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు బండారి సుధాకర్ పిలుపునిచ్చారు. ఉద్యమ కాలంనాటి ఆధారాలను సభకు తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో ఫోరం నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# రైస్ మిల్ యాజమాన్యంతో చర్చలు జరపండి

### హమాలీల సమస్య వెంటనే పరిష్కరించండి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజుల నుండి రైస్ మిల్ ఇండస్ట్రీ యాజమాన్యం చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించడాని నిరసిస్తూ అదేవిధంగా సమ్మె వల్ల హమాలీ కార్మికులు ఉపాధి లేక పడుతున్న ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా వెంటనే రైస్ మిల్ సమ్మె విరమింప చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజున తెలంగాణ సివిల్ సప్లై పౌర సరఫరాల శాఖ హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు హమాలీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎస్ బాలరాజ్ వై ఓ మయ్య కదారి సునీల్ ధర్నాకు నాయకత్వం వహించి వారు మాట్లాడుతూ రైస్ మిల్ యాజమాన్యం ఎస్మిఆర్ అవకతవకలు జరిగాయని సాకుతో రైసు మిల్లర్ల పై ప్రభుత్వం చేస్తున్న నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ రైస్ మిల్లర్లు గత కొన్ని రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారని అన్నారు. ఈ సమ్మె వల్ల ప్రధానంగా అసంఘటిత రంగంగా ఉన్న హమాలీ కార్మికులు ఆపరేటర్లు స్వీపర్లు వలస కార్మికులు టెక్నీషియన్స్ గుమస్తాలు ఆర్థిక ఇబ్బందులతో రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడనాడి వెంటనే రైస్ మిల్ యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం చూపాలని సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న బిల్లులు సత్వరమే చెల్లించి రైస్ మిల్ ఇండస్ట్రీని కాపాడాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎవరో ఒకరిద్దరు ప్రభుత్వాన్ని మోసగిస్తే వారిని చట్టపరంగా శిక్షించాలని. వారన్నారు.అనంతరం సివిల్స్ సప్లై పౌరసరఫరాల శాఖ హెడ్ ఆఫీస్ జనరల్ మేనేజర్ అనిల్ కు మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసిహమాలి యూనియన్ నాయకులు ఎం తిరుపతి,ఎం కుమార్,ఓదెలు, ఏం గట్టయ్య ,మహేష్ ,శంకర్,లక్ష్మణ్,భూషణ్ ,రవి, లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల సందర్శన



**ప్రజాపక్షం /రాయికల్ :** రాయికల్ మండలంలోని రామోజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని,మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, వంటగది పరిశుభ్రత, పాఠశాల పరిసరాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి,సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.వంటగదిలో పరిశుభ్రమైన వాతావరణాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని,అవసరమైన మరమ్మత్తు పనులను చేపట్టాలని సూచించారు.చేతులు కడుక్కునే ప్రదేశం వద్ద, అలాగే నీరు నిలిచే ప్రాంతాల్లో సోక్‌పిట్ నిర్మాణ పనులను చేపట్టాలని ఆదేశించారు.అలాగే పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.పాఠశాలలోని స్టాక్ రిజిస్టర్లు తదితర రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు.పాఠశాలలో పరిశుభ్రత, మౌలిక వసతుల మెరుగుదల, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేలా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని గౌరవ అధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాయికల్, గ్రామ సర్పంచ్, పీఎస్,ఇతర సంబంధిత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు షాక్

### పార్టీ మారనున్న యూత్ మండల అధ్యక్షుడు రాగుల సతీష్..!

**ప్రజాపక్షం/ముత్తారం :** భారత రాష్ట్ర సమితి పార్టీకి మరో గట్టి ఎదురుదెబ్బ తగలనుంది.పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నప్పటికీ,తన శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదని, పార్టీలో తనను చిన్నచూపు చూస్తున్నారని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రాగుల సతీష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ అంతర్గత విభేదాలు, నాయకత్వ వైఖరితో విసిగిపోయిన ఆయన,త్వరలోనే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి,మరో పార్టీలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు.ఈ విషయమై ఆయన 'ప్రజా పక్షం' దినపత్రిక విలేకరితో ఫోన్ ద్వారా మాట్లాడారు. మండలంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేసినా, కష్టపడే వారికి తగిన ప్రాధాన్యత దక్కడం లేదని వాపోయారు.ఈ చిన్నచూపు, విభేదాల కారణాల వల్లే తాను పార్టీ మారాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు.అయితే, తాను ఏ రాజకీయ పార్టీలో చేరబోయేది, తన భవిష్యత్తు కార్యాచరణ ఏమిటనేది త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తానని రాగుల సతీష్ పేర్కొన్నారు.ఆయన నిర్ణయంతో మండల రాజకీయాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నేతల ధ్వజం



**ప్రజాపక్షం /పెగడపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఎస్టి సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తోందని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు శుక్రవారం పెగడపల్లి మండల పరిధిలోని ఏదుమోటాలపల్లి,రాజారాంపల్లి,మద్దులపల్లి తండాల్లో బిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే ఎస్టి సామాజిక వర్గానికి, అన్ని జాతులక్కు పూర్తి న్యాయం జరిగిందని నాయకులు గుర్తుచేశారు. మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో గిరిజన తండాలు,ఆదివాసీ గూడాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా మార్చి, గిరిజనులనే సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. విద్యా రంగంలో ఎస్టీలకు రిజర్వేషన్లను 6 శాతం నుండి 10 శాతానికి పెంచి అమలు చేశారని తెలిపారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన,బంజారా, లంబా డీ,ఆదివాసీ బిడ్డల ఉద్యోగాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు,ఎస్టి కార్పొరేషన్ లోన్లు అందించిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు.ఎస్టీ రిజర్వేషన్లను 10 శాతం నుండి 12 శాతానికి పెంచుతామని మాటల గారడీ చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయకపోవడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. అమాయక తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి, ఎవరికీ అందని విధంగా హామీలు ఇచ్చి, వాటిలో ఒక్కటి కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నగావత్ తిరుపతి నాయక్,నున్సవత్ చిరంజీవి నాయక్, మాజీ సర్పంచ్ అజ్మీరా హరిలాల్ నాయక్,వార్డ్ సభ్యుడు నాగవత్ తిరుపతి నాయక్, మాజీ ఉపసర్పంచ్ భూక్యా మోతిలాల్ నాయక్, భూక్యా తిరుపతి నాయక్, అజ్మీరా జగ్మాల్ నాయక్, భూక్యా రాజేశం నాయక్,పెగడపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, సర్పంచులు ఉప్పు లంచ భవాని లక్ష్మణ్,కాశెట్టి వీరేశం, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బొమ్మెన స్వామి,బీఆర్ఎస్ నాయకుడు మడిగేల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రోత్సవాల్లో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** కరీంనగర్ లోని గాయత్రి నగర్ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడు సంవత్సరాల లోపు బాలబాలికల ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై వినాయకుని దర్శించుకుని, ఆశీస్సులు పొంది, ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి పాల్గొన్న ప్రతి వారికి కన్సోలేషన్ ప్రైజ్‌లను మేయర్ అందజేశారు. కార్పొరేటర్ వేణు ,మాజీ ఉపసర్పంచ్ మూల కృష్ణారెడ్డి, కాలనీ పెద్దలకు, దేశెట్టి అంజయ్య, వీరగోని అంజయ్య గౌడ్, నవీన్ రావు , కుమార్ రాజా, అరవింద్, సత్తయ్య గౌడ్, బాలరాజు , రమేష్,దండ రాజేందర్, శ్రీనివాస్ , రవి చంద్ర, శ్రీనివాస్ అయ్యగారు, మనోజ్ కుమార్, ప్రసాద్, సదానందం, లచ్చిరెడ్డి, రాజకుమార్ గౌడ్, సంతోష్ గౌడ్, లక్ష్మణరావు, వెంకటయ్య, మధు, రాజశేఖర్ , సుదర్శన్ రావు, శ్రీధర్ పాల్గొన్నారు.

## చింపాంజీ గెటప్‌లో కోతులకు చెక్ పెట్టిన గ్రామస్థుడు

**ప్రజాపక్షం/గన్నేరువరం:** గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో గత కొన్ని రోజులుగా కోతులు బెడద తీవ్రస్థాయికి చేరింది. ఇండ్లల్లోకి చొరబడి చేతిలో ఉన్న వస్తువులు లాక్కెళ్లడం, పంటలను నాశనం చేయడంతోపాటు దారిన వెళ్లే ప్రజలపై దాడులు చేస్తుండడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సరికొత్త ఆలోచనతో ముందడుగు వేశారు. కోతులను భయపెట్టేందుకు సదరు వ్యక్తి చింపాంజీ కాస్ట్యూమ్ ధరించి గ్రామంలో హల్‌చల్ చేశాడు. చింపాంజీ వేషధారణలో ఉన్న వ్యక్తిని చూసి నిజమైన అడవి మృగం వచ్చిందేమోనని భావించిన కోతులు భయంతో విలవిలలాడుతూ గ్రామం వదిలి పరుగులు తీశాయి. ఈ వినూత్న ప్రయోగం వర్కవుట్ అవుతుండడంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకోవడమే కాకుండా సదరు వ్యక్తి సమయస్ఫూర్తిని ఆలోచనను అభినందిస్తున్నారు.

## వాలీబాల్‌లో పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం /కొత్తపల్లి:** కరీంనగర్ అర్బన్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల రేకుర్తిలోని కోట విద్యా సంస్థలో నిర్వహించిన వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. అండర్17 బాలుర విభాగంలో నిర్వహించిన పోటీల్లో పారమిత వరల్డ్ స్కూల్ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పారమిత ప్రిన్సిపల్ ఎం.శ్రీకర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కొనియాడారు. పాఠశాలకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ విజయంతో పారమిత స్కూల్ విద్యార్థులు ఈ నెల 19న కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న 70వ ఎస్‌జిఎఫ్ఐ అండర్17 కరీంనగర్ జిల్లాస్థాయి బాలుర వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, వియెఎం ప్రసాద్, సమన్వయకర్త జి.దీప్తిరాణి, వ్యాయామ ఉపాధ్యాయులు జెట్టి శ్రీనివాస్, తోట శ్రీధర్, కొత్తకొండ నరేశ్‌పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో లాభాలెన్నో

**ప్రజాపక్షం /మల్లాపూర్:** గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలు ఎన్నో ఉన్నాయని రేగుంట గ్రామ సర్పంచ్ తిట్ల లహరి, రాజేష్, నడి కూడా సర్పంచ్ తూర్పు సమత రాజన్న అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం రెండు గ్రామాలలో ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో పోషణ మాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. రేగుంట అంగన్వాడి కేంద్రంలో ఆకుకూరలు చిరుధాన్యాలు కోడిగుడ్లు మొలకెత్తిన గింజలు లాంటి పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలు పోషకాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల సర్పంచులు తీట్ల లహరి రాజేష్,తూర్పు సమతా రాజన్న, సూపర్వైజర్లు ప్రతిభ శోభారాణి,అంగన్వాడి టీచర్లు,గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు,పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైతిక విలువలు, మానవత్వం పెంపొందించాలి

డా. సాదిక్ పాషా



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** భారత ప్రభుత్వ సాంస్కృతిక వనరులు, శిక్షణ కేంద్రం హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో నూతన విద్యా విధానం–2020లో భాగంగా “అవర్ కల్చర్, అవర్ డైవర్సిటీ” అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు బీహార్, ఝార్ఖండ్,ఉత్తరాఖండ్,ఉత్తరప్రదేశ్, రాజస్థాన్,గుజరాత్, ఛత్తీస్‌గఢ్,ఒడిశా,మహారాష్ట్ర, తెలంగాణ,గోవా, అస్సాం తదితర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల సాంస్కృతిక వైవిధ్యం, భాషలు, సాహిత్యం, సంప్రదాయాలు,కళలు,ఆచార వ్యవహారాలపై సదస్సులో చర్చించారు.తెలంగాణ రాష్ట్రం తరపున డా. సాదిక్ పాషా సదస్సులో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సాహిత్యం, వైవిధ్యంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ సంస్కృతి, సాహిత్యాన్ని పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.“సంస్కృతి దేశ మనుగడకు పునాది. సంస్కృతి లేకుండా సాహిత్యం లేదు; సాహిత్యం లేకుండా మానవ సమాజానికి సంపూర్ణమైన అభివ్యక్తి ఉండదు. మనుషులతోనే దేశం నిర్మితమవుతుంది” అని డా. సాదిక్ పాషా పేర్కొన్నారు.భారతదేశం “భిన్నత్వంలో ఏకత్వం”కు ప్రతీక అని, దేశంలోని వివిధ ప్రాంతాల్లో భాషలు,సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రజలందరినీ భారతీయత అనే భావన ఏకం చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు , సాహిత్యంపై అవగాహన కల్పించడం ద్వారా వారిలో నైతిక విలువలు, మానవత్వం, సామాజిక బాధ్యత, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించవచ్చని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాంస్కృతిక వారసత్వాన్ని జాతీయస్థాయిలో పరిచయం చేయడంలో ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను సంతరించుకుంది.

## విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం /ముస్తాబాద్:** ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జెల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లా బాలురెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెల రాజు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆది శ్రీనివాస్ విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని అంచెలంచెలుగా ఎదిగారని తెలిపారు. ఎంపిపి, ఎంపిటిసి, జెడ్పిటిసి, జిల్లా స్థాయి పార్టీ నాయకుడు, రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ తదితర హోదాల్లో ప్రజలకు సేవలందించారని పేర్కొన్నారు.

## వేములవాడ శాసనసభ్యుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి

**ప్రజాపక్షం/వేములవాడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎల్లవేళలా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల ఆదరణ పొందుతున్న మీకు భగవంతుని ఆశీస్సులు ఉండి ఇంకా ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని అభినందిస్తూ లేఖను విడుదల చేశారు.

## కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్

**ప్రజాపక్షం/రామగిరి :** శుక్రవారం రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ వకీల్‌పల్లిలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు మండల ప్రత్యేకాధికారి, డీసీఎస్‌ఓ కె .శ్రీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శైలజా రాణి,పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావు కలెక్టర్‌కు ప్రకృతి సిద్ధమైన పూల మొక్కను అందించి స్వాగతం తెలిపిఈ సమావేశంలో పన్నూర్ గ్రామ అభివృద్ధి గురించి కలెక్టర్‌తో సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ గ్రామంలోని మౌలిక వసతులు,చేపట్టాల్సిన పనుల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం పన్నూర్ గ్రామా భివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించి,పలు స్థానిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ చిందం మహేష్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

## బురద రోడ్డుకు మోక్షం

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని వన్‌పల్లి గ్రామ గిరిజన తండాల ప్రజల రోడ్డు కష్టాలకు తాత్కాలికంగా ఉపశమనం లభించింది. గ్రామ పరిధిలోని కేలోత్ తండా, శంకర్ నాయక్ తండా, రెడ్డి నాయక్ తండాలకు వెళ్లే దారి పూర్తిగా బురదమయంగా మారడంతో తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై గ్రామ సర్పంచ్ తడగొండ సాయిలు సానుకూలంగా స్పందించి, తండాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి, బురద రోడ్డుపై మోరం పోయించి తాత్కాలికంగా రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే నాణ్యమైన తారు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌తో గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం కోనాపూర్ పెంబట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ఆకుల రమేష్, పెంబట్ల సర్పంచ్ శ్రీమతి కొల పాక రాధ రాజు చేతుల మీదుగా కొత్త యూనిఫాం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యుగంధర్ వర్మ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మాజీ కార్పొరేటర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/రామగుండం :** హైదరాబాద్ చిక్కడపల్లి గాంధీనగర్ వివేక్‌నగర్ త్యాగరాయ గణసభ సమీపాన శ్రీదుర్గా నల్ల పోచమ్మ దేవాలయం నిర్వాహకులు శుక్రవారం రామగుండం మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అమ్మవారి ప్రసాదం అందుకుని ఆలయ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేడిపల్లి శ్యామ్‌సుందర్, ఏడెల్లి భానుప్రకాష్, కాంగ్రెస్ నాయకులు గద్దం రాజేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై కల్పిత పుస్తక కుట్ర దారులపై చర్యలకు డిమాండ్

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** అంబేద్కర్ పై తీసుకు వస్తున్న కల్పిత పుస్తక కుట్ర దారులపై ప్రభుత్వం పట్టుకొని కుట్ర దారులపై కేసులు నమోదు చేయాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ కోరారు. శుక్రవారం కరీంనగర్ లోని కోర్టు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఒక హిమాలయ శిఖరం అన్నారు. దాన్ని ముట్టుకున్న వాళ్లు దాని కింద సమిధులు అయిపోతారని అన్నారు. అంబేద్కర్ ఒక మహాసముద్రం లాంటి వారని అన్నారు. అంబేద్కర్ పై ఎన్ని కుట్రలు చేసిన కుట్రలన్నీ విఫలమవుతాయన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు తాత్సారం చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. అంబేద్కర్ వాదులు అందరూ మహా పోరాటానికి సిద్ధం కావాలని అయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో గజ్జల ఆనందరావు, కొంపల్లి రవీందర్,సిగిరి శ్రీధర్, నల్లాల కనకరాజు, గోస్కి అజయ్, కల్లేపల్లి శంకర్, కుతాడి శివరాజు, కుక్కల లక్ష్మి రాజం, గొర్రె రాజయ్య, గాదం రవి, గండి రాజేశ్వర్, తంగేళ్ళ కిరణ్ తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న డిఎలు మంజూరు చేయాలి

టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్



**ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా నాన్చివేత ధోరణికి పోకుండా వాయిదాలు వేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్‌లో ఉన్న 6 డిఏలను మంజూరు చేయాలని టిఆర్‌టిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్ , బోయన్న గారి నారాయణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వేములవాడ మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఆర్‌టిఎఫ్ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పిఆర్సీని వెంటనే ప్రకటించి దసరా లోపు అమలు చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. 30 నుంచి 35 సంవత్సరాల పాటు ఉద్యోగిగా సేవ చేసి రిటైర్డ్ అయినా పెన్షనర్ల బెనిఫిట్స్‌ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌టిఎఫ్ వేములవాడ మండల అధ్యక్షుడు కోల వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి తుమ్మల బాబురాజు, పోతుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగు కావాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖనిలోని రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఓపి, ఐపి సేవలు, సర్జరీలు, ప్రసవాలు, పునరుద్ధరణ పనులు, పారిశుధ్యాన్ని పరిశీలించారు. రోజు 1,600 మంది ఓపీకి వస్తున్నందున సేవలను మరింత బలోపేతం చేయాలన్నారు. పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయాలని, స్పెషలిస్టు వైద్యులతో క్రమం తప్పకుండా సర్జరీలు, ప్రభుత్వ ఆసుపత్రిలోనే అధిక ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాల్లో డ్రైనేజీ బ్లాకేజీలు తొలగించి పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, 85 పడకల నూతన భవనం వద్ద అంతర్గత రోడ్లు, లైటింగ్, ఎస్‌టిపి వద్ద లెవలింగ్ పనులు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు, ఆర్‌ఎంఓ డాక్టర్ కృపాబాయి, టిజిఎంఐడిసి ఇఇ విక్రమ్‌లు పాల్గొన్నారు.

# 1000 మందికి భారీ అన్నదాన కార్యక్రమం

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్థానిక శాసనసభ్యుడు, తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 1,000 మంది భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరై భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ... బొజ్జ గణపయ్య దివ్య కృపాకటాక్షాలతో, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. రాజన్న దయతో, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆది శ్రీనివాస్‌కు త్వరలోనే మంత్రి పదవిని కట్టబెట్టాలని ఆకాంక్షించారు. ఆయనకు మంత్రి పదవి లభిస్తే వేములవాడ ప్రాంతం అన్ని రంగాల్లో మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూము మధు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పులి రాంబాబు గౌడ్, చిలక రమేష్, ఇప్పపూల అజయ్, ముంజ ఉమేందర్, మర్రిపల్లి రాజు, బస్సా శ్రీనివాస్, వేణు పట్టణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎర్ర శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు ,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడు కోరేపు రాజ్‌కుమార్‌కు జీవిత ఖైదుతో పాటుగా రూ.10,000/– జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. వేములవాడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన కోరేపు రాజ్‌కుమార్‌కు, పుదారి శ్రీనివాస్ గౌడ్‌కు మధ్య గతంలో వివాదాలు ఉండేవి. ఈ నేపథ్యంలో వీరికి తరచు గొడవలు జరుగగా, కోరేపు రాజ్ కుమార్ శ్రీనివాస్ గౌడ్‌ను హత్య చేయాలనే ఉద్దేశంతో 26.09.2020 రోజున పని నిమిత్తం వెళ్తున్న శ్రీనివాస్‌పై రాజ్‌కుమార్ గొడ్డలితో దాడి చేయడంతో ఆయన మృతి చెందారు.

**పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు..**

ఈ ఘటనపై మృతుడి భార్య పుదారి వసంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడ సీఐ వెంకటేష్ కేసు నమోదు చేసి పకడ్బందీగా దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.

**18 మంది సాక్షుల వాంగ్మూలాలు..**

కోర్టు విచారణలో భాగంగా సి.ఎం.ఎస్ ఎస్ఐ శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్, సి.ఎం.ఎస్ కానిస్టేబుల్ నవీన్ తదితరుల సమన్వయంతో 18 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, ప్రస్తుత పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజనీకాంత్ వాదనలు వినిపించారు. శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ నిందితుడు కోరేపు రాజ్‌కుమార్‌కు జీవిత ఖైదు జైలు శిక్షతో పాటు రూ.10,000/– జరిమానా విధించారు. ఈ కేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి వేములవాడ సిఐ వెంకటేశ్, ప్రస్తుత సిఐ , పబ్లిక్ ప్రాసిక్యూటర్లు , కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ శ్రవణ్ యాదవ్,కోర్టుకానిస్టేబుల్‌మహేందర్,సి.ఎం.ఎస్ కానిస్టేబుల్ నవీన్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




## అంతర్గాంలో ఏఐకెఎంఎస్ ధర్నా

ప్రజాపక్షం/అంతర్గాం : అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏఐకెఎంఎస్) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల తహసీల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మెరుగు చంద్రయ్య, గుండేటి మల్లేశంలు మాట్లాడుతూ, ఎలినినో ప్రభావంతో రాష్ట్రంలో 20 జిల్లాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సర్వే చేయించి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ, వడ్డీలేని కొత్త రుణాలు, రైతుకూలీలకు రూ.12 వేలు బకాయిలతో సహా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ అంతర్గాం తహసీల్ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గుండు రాజయ్య, ఆరుముల్ల తిరుపతి, ఈదునూరి బాబు, తూల్లసతీష్ పాల్గొన్నారు.

## వాసవి గార్డెన్స్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

ప్రజాపక్షం/మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గణనాథునికి తేనె, పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు–సంతోషిని, పొంపట్టి అమర్నాథ్–సంధ్య, అక్కినపల్లి సందీప్–శ్రావణి, రాగెళ్ల సాయి–స్వప్న దంపతులు పూజల్లో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి హాజరై పూజలు నిర్వహించారు.మహిళలు, ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణనాథునికి ఘనంగా పూజలు

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్, శివవీధిలో ఉన్న ఆల్ఫోర్స్ పాఠశాలల్లో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి 108 రకాల నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాలల ప్రాంగణాలు భక్తి వాతావరణంతో కళకళలాడగా,విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చెరువులు కుంటలను పరిరక్షించాలి

### అధికారులను, మంత్రులను కలిసి వివరిస్తాం
### విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ ఎప్పుడు లేని విధంగా మున్సిపల్‌లో చెరువులు కుంటలను పరిరక్షించాలని తీర్మానం చేసి జిల్లా కలెక్టర్‌కు పంపినట్లు సీనియర్ కాంగ్రెస్ నేతలు రెండవ వార్డ్ కౌన్సిలర్ గాజుల రాజమల్లు, ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం గాజుల రాజమల్లు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో దాదాపు 14 చెరువు కుంటలు ఉన్నాయని, వాటి విస్తీర్ణం తగ్గిపోయి,కబ్జాకు గురి కావడంతో త్రాగునీటికి సాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు కుంటల ,కబ్జా భూములను పరిరక్షించేందుకు అన్ని పార్టీలను కలుపుకొని అఖిలపక్షంగా ఏర్పాటై మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నామని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ పెద్ద చెరువుతోపాటు మున్సిపల్ పరిధిలోని మిగతా కుంటలన్నీ, శిఖం భూములు అన్యాక్రాంతం జరిగాయని ఆరోపించారు. చెరువుకుంటల భూములను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా కొనసాగిస్తున్నారని తద్వారా ప్రభుత్వ ఆస్తులు మాయమైపోతున్నాయని స్పష్టం చేశారు. చెరువు కుంటల కబ్జా భూములను సర్వే చేసేందుకు ఇరిగేషన్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు సహకరించి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు.విలేకర్ల సమావేశంలో కౌన్సిలర్లు గాజుల రాజమల్లుతోపాటు, ఉట్ల వరప్రదీప్,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,కాంగ్రెస్ నాయకులు గాదాసు రవీందర్, ఈర్ల శేఖర్, కల్వల ఓదెలు,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

### రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్



ప్రజాపక్షం/గోదావరిఖని : సింగరేణి కార్మికుల సమస్యలపై ఇచ్చిన హామీలను త్వరగా పరిష్కరించాలని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్‌ఠాకూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 76 జీవో అమలు చేసి కార్మికులకు పట్టాలు ఇస్తామని, మారు పేర్ల సమస్యపై కమిటీ వేసి అర్హులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సింగరేణిలో 50 వేల క్వార్టర్లలో 28 వేల మంది కార్మికులు ఉంటున్నారని, చాలా క్వార్టర్లు శిథిలావస్థకు చేరాయన్నారు. ఖాళీగా ఉన్న భూములను గుర్తించి ఒక్కొక్కరికి వంద గజాల చొప్పున స్థలం కేటాయించి, హెచ్‌ఆర్‌ఏ రుణ సదుపాయంతో ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పించాలని కోరారు. రామగుండంలో టెండర్లు పూర్తయి ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న ఆర్‌అండ్‌బి శాఖ రోడ్ల నిర్మాణ పనులను హైపవర్ కమిటీలో క్లియర్ చేయించి ప్రారంభించాలన్నారు. రామగుండంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంటు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ కోరారు.

# అంచెలంచలుగా ఎదిగిన నాయకుడు ఆది

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి ప్రవేశించి విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను సిరిసిల్ల పట్టణ కమిటీ అధ్యక్షుడు సూర దేవరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎంపిపిగా, ఎంపిటిసిగా, జిల్లాస్థాయి పార్టీ నాయకుడిగా, రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా వివిధ హోదాల్లో ప్రజలకు ఆది సేవలందించారని అన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినా పట్టువిడవకుండా ప్రజల మధ్యే ఉంటూ ప్రజా జీవితాన్నే తన జీవితంగా భావించారన్నారు. అహర్నిషలు ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల మన్ననలు పొందారన్నారు. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిరిసిల్ల ప్రాంత అభివృద్ధికి అనేక నిధులు తీసుకురావడంలో కృషి చేశారని, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులను సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆకునూరి బాలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప, కౌన్సిలర్లు ఆడెపు చంద్రకళ, కూరపాటి శ్రీశైలం, వెంగల లక్ష్మీ నరసయ్య, బొద్దుల శ్రీనివాస్, లింగంపల్లి గంగరాజు, గడ్డం నరసయ్య, షేక్ రియాజ్, రాగుల జగన్, బొప్ప దేవయ్య, వేముల దామోదర్, మంగ కిరణ్, నీలి రవీందర్, పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులు వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనం ఊరేగింపునకు డిజె అనుమతి లేదు

### డిజె నిర్వాహకులకు పోలీసులు కౌన్సిలింగ్

ప్రజాపక్షం/గన్నేరువరం : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిబంధనలకు విరుద్ధంగా శబ్ద కాలుష్యానికి కారణమయ్యే డీజీ సౌండ్ సిస్టమ్‌లను ఉపయోగించకూడదని ఎస్సై జి.నరేందర్ రెడ్డి తెలిపారు. గన్నేరువరం మండల పరిధిలోని డీజే ఆపరేటర్లకు పోలీసులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో డీజే నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలో లేదా ఇతర కార్యక్రమాల్లో డీజేలు ఉపయోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై నరేందర్ రెడ్డి హెచ్చరించారు. కౌన్సిలింగ్ అనంతరం శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం మండల పరిధిలోని 12 మంది డీజే ఆపరేటర్లను గన్నేరువరం తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు. ఉత్సవ నిర్వాహకులు, గ్రామస్తులు ప్రజా సౌకర్యార్థం పోలీసుల నిబంధనలను తప్పక పాటించాలని సాంప్రదాయ వాయిద్యాలతో ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు.



## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/కొత్తపల్లి : కొత్తపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో కొత్తపెల్లికి చెందిన నలుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొన్నం సత్యనారాయణ గౌడ్ హాజరై చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారులు సూర్ల శ్రీవాణి, కుంట ప్రభాకర్, కాముటం వెంకటలక్ష్మి, పఠాన్ దస్తగిరి తదితరులకు చెక్కులు అందజేశారు. ఆపదలో ప్రభుత్వం సహాయం చేయడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొన్నం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ప్రతి నెలలో ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక హనుమంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పొన్నం శ్రీనివాస్, డిసిసి కార్యదర్శి గున్నాల రమేష్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బాసు కుమార్, తుమ్మ ప్రతాప్ రెడ్డి, జేరిపోతుల వాసు, వికార్ అహ్మద్, మునిందర్, గోనె రవిందర్, పొన్నం భూమాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా అనంతుల రమేష్ నియామకం

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ : కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా అనంతుల రమేష్‌నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో నియామక పత్రం ఆయనకు అందజేశారు. కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వెలిచాల రాజేందర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన డిసిసి అధ్యక్షునికి, జిల్లా మంత్రులకు, కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జికి ముఖ్య నేతలకు ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.



# రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం

### బిజెపి రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : రైతులకు అన్యాయం జరుగుతున్నా ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి ప్రశ్నించారు. రైతుల సమస్యలపై న్యాయపోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే సంబంధిత శాఖలు, అధికారులకు నోటీసులు ఇప్పించి న్యాయస్థానాల ద్వారా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిపై ఆయన పలు ఆరోపణలు చేశారు.రైతుల ధాన్యం కొనుగోలు, సీఎంఆర్ ప్రక్రియలో కొందరు అధికారులు, రైస్ మిల్లర్లు, గోదాముల నిర్వాహకుల వ్యవహారాల వల్ల రైతులు నష్టపోతున్నారని సురేష్‌రెడ్డి ఆరోపించారు. రైతుకు అన్యాయం జరుగుతుంటే ఎమ్మెల్యే ఎందుకు మౌనం వహిస్తున్నారు అని ప్రశ్నించారు. కొందరు డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు ఎలా జరుగుతున్నాయో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఒక్కో క్వింటాల్ ధాన్యంపై రైతు రూ.133 వరకు నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సొదరి మహేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజన్న పటేల్,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి లత, ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్‌కుమార్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెండే శంకరయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లా భాగ్యలక్ష్మి,మండల ఉపాధ్యక్షులు పెర్క రమేష్,నూనె మహేష్ పటేల్, వీరగోని కిరణ్‌గౌడ్,దాసరి పూర్ణచందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కానిస్టేబుల్ మృతి

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన తోటి సిబ్బంది



ప్రజాపక్షం/ముధోల్ : మండల కేంద్రానికి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ జోంధ్లే సిద్ధేశ్వర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధప డుతూ గురువారం నిజామాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందడం జరి గింది.వారి అంత్యక్రియలు శుక్రవారం స్వగ్రా మమైన ముధోల్ లో అశ్రునయనాల మధ్య జరిగాయి.అంత్యక్రియలకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చి సంతాపం వ్యక్తం చేశారు.వారి మరణం కుటుంబానికి తీరని లోటుగా మిగిలింది.వారి మరణ వార్త రాగానే స్థానిక కాలనీలో విషాద ఛాయలు అములు కున్నాయి.ఎంతో నిబద్ధతో విధులు నిర్వర్తించి నందుకు మరి కొన్ని రోజుల్లో ఎస్సై పదోన్నతి జాబితాలో కూడా ఆయన పేరు సిఫారసు చేయబడిందని తోటి సిబ్బంది తెలి పారు.మానవతా దృక్పథం ఉన్న మనిషి తమలో నుండి పోవడం కలిచివేస్తోందని బాధపడ్డారు.శాఖ తరపున అంత్యక్రియలకు 30 వేల రూపాయలు అందజేసినట్లు పేర్కొ న్నారు.

# మహిళా మహోత్సవంలో దిలావర్‌పూర్ సిబ్బందికి అవార్డులు

## 76 సంఘాలకు రూ.7.55 కోట్ల రుణాల మంజూరు



ప్రజాపక్షం/దిలావర్‌పూర్ : నిర్మల్‌లోని ఆర్ఎం కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వయం సహాయక సంఘాల సభ్యుల మహిళా మహో త్సవం,మహా రుణమేళ కార్యక్రమంలో దిలా వర్‌పూర్ మండలానికి అవార్డులు దక్కాయి.మండలంలో 76 స్వయం సహా యక సంఘాలకు రూ.7.55 కోట్ల రుణాలు అందించడంలో కృషి చేసినందుకు ఏపీఎంగా అడ్డిగ భోసుకు,సీసీలుగా గడ్డం పోశెట్టి,కుంట శ్రీనివాస్‌కు ఉత్తమ ప్రతిభ అవార్డులు అందజే శారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డాక్టర్ కొత్తపల్లి విజయలక్ష్మి , టీజీబీ ఆర్ఎం పురాణం నవీన్ కుమార్ చేతుల మీదుగా వారు అవార్డులు స్వీకరించారు.కార్యక్ర మంలో ఎస్పీఎం ఎల్డీఎం రామ్ గోపాల్,అడి షనల్ డీఆర్డీఓ చరణ్ దాస్,సీనియర్ మేనేజర్ టి.విలాస్, బ్యాంకు లింకేజ్ డీపీఎం బట్టు శోభారాణి, మహిళా ప్రగతి జిల్లా సమాఖ్య కార్యదర్శి, చైతన్య మండల సమాఖ్య అధ్యక్షు రాలు ముసుకు సునీత పాల్గొన్నారు. వివిధ మండలాల మండల సమాఖ్య అధ్యక్షులు,ఏపీ ఎంలు,సీసీలు,గ్రామ సంఘాల అధ్య క్షులు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,వీవోఏలు హాజరయ్యారు.

# మేదరి కులస్తుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి



ప్రజాపక్షం/నిజామాబాద్ : మేదరి కులస్తుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అన్నారు. శుక్ర వారం ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా విగ్రహాల పార్కులోని మహేంద్రుల ఆరాధ్య దైవం కేతయ్య స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలను బీసీ సంక్షేమ సంఘం నాయకులు మహేంద్ర సంఘం జిల్లా నాయకులు చేతివృత్తిదారులైన మహేంద్రు లకు ఎన్నో సమస్యలు ఉన్నాయని వారి సమస్యలు పరిష్కా రానికి ప్రభుత్వాలు కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అన్నారు. హరితహా రంలో వెదురుని ప్రోత్సహించాలి, అడవులకు రక్షణగా వెదురు వృక్షాలను పెంచాలి, అదేవిధంగా ప్రతి నియోజక వర్గంలో మహేంద్రులకు ఒక ఐదు ఎకరాల భూమి కేటా యించి దానిలో వెదురు పంటను పండించాలని ప్రభు త్వాన్ని కోరారు. ఒక్కసారి వెదురు పంట కొస్తే దాదాపు 50 సంవత్సరాలు వెదురుని పండించవచ్చన్నారు. నాణ్య మైన వెదురు దొరకక మహేంద్రులు చాలా ఇబ్బంది పడుతు న్నారన్నారు. అస్సాం రాష్ట్రం లాంటి సుదూర ప్రాంతాల నుండి వెదురుని తేవడానికి రవాణా ఖర్చులు తడిసి మోపె డుతున్నాయన్నారు. మహేంద్రులచేతి వృత్తిని బతికించా లంటే ప్రభుత్వాలు ప్రతి నియోజకవర్గంలో ఒక అయిదు ఎకరాలు కేటాయించి అందులో వెదురు చెట్లను పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్‌తో పాటు రాష్ట్ర ఉపాధ్య క్షులు బుస్స ఆంజనేయులు, దర్శనం దేవేందర్, బగ్గలి అజయ్, చంద్రకాంత్, శ్రీలత, పద్మ, బాలన్న, సత్యనారా యణ పాల్గొన్నారు

# దానం నాగేందర్‌పై అనర్హత వేటును స్వాగతిస్తున్నాం


## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి




ప్రజాపక్షం/ఆర్మూర్ : బీఆర్ఎస్ టికెట్‌పై ఎమ్మెల్యేగా గెలిచి సిఎం రేవంత్‌రెడ్డి ప్రోద్భలంతో కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అభివర్ణించారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటును స్వాగతిస్తున్నామ న్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఫిరాయింపు రాజకీయాలకు హైకోర్టుబ్రేకులువేసిందని గుర్తు చేస్తూ ఇకనైనా కాంగ్రెస్ ఫిరాయింపులను ప్రోత్సహించకుండా స్వీయ నియంత్రణ పాటించాలని హితవు పలికారు.ఎమ్మెల్యే దానం నాగేంద ర్‌పై అనర్హత వేటు పడటం గొప్ప ప్రజాస్వామిక విజ యంగా జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలకు ఇది గొడ్డలి పెట్టు అని ఎద్దేవా చేశారు. ఇది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ నాయకత్వంలో గులాబీ ఎమ్మెల్యేలు సాధిం చిన ఘన విజయంగా స్పష్టం చేవారు. ఈ అంశంపై రెండు న్నరేళ్లుగా బీఆర్ఎస చేస్తున్న పోరాటానికి లభించిన ఫలిత మన్నారు. ప్రజలను ఎల్ల కాలం మోసం చేయలేమని రేవంత్‌రెడ్డికి న్యాయస్థానం తీర్పు తత్వం బోధపడి ఉంటుందని వ్యాఖ్యానించారు. దానం నాగేందర్ లాగే పార్టీ మారిన మిగతా ఎనిమిది మందిపై కూడా అనర్హత వేటు పడటం ఖాయమన్న ఆశాభావాన్ని జీవన్‌రెడ్డి వ్యక్తం చేశారు.

# నిజామాబాద్‌లో స్టార్ హెల్త్ విస్తృతమైన సేవలు

## జిల్లా కేంద్రంలో సంస్థ ఆరోగ్య సేవా కేంద్రానికి అపూర్వ స్పందన




ప్రజాపక్షం/నిజామాబాద్ : నిజామాబాద్‌లో విస్తృతమైన సేవలందిస్తున్నామని స్టార్ హెల్త్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గడ్ స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం నగరంలోని ఆరోగ్య సేవ కేంద్రంలో విలేకరుల సమావేశం శ్రీనివాస్ మాట్లా డారు. డాక్టర్ కన్సల్టేషన్లు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, ఔషధాలు, హెల్త్ కౌన్సిలింగ్ టీకాల పరమైన మద్దతును సంస్థ కార్యాలయంలో ఉచితంగా అందజేస్తున్నామ న్నారు. జిల్లా కేంద్రంలో సంస్థ విలేకరుల సమావేశం నిర్వ హించి శ్రీనివాస్ మాట్లాడారు. డాక్టర్ కన్సల్టేషన్లు, ప్రాథ మిక ఆరోగ్య పరీక్షలు, ఔషధాలు, హెల్త్ కౌన్సిలింగ్ టీకాల పరమైన మద్దతును సంస్థ కార్యాలయంలో ఉచి తంగా అందజేస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంలో సంస్థ ఆరోగ్య సేవా కేంద్రం ప్రారంభించినప్పటి నుంచి 3800 మందికి పైగా ప్రజలు సందర్శించారన్నారు. సగటున రోజుకు 15 పైచిలుకు విజిట్స్ నమోదవుతున్నాయన్నారు. ఆరోగ్య సేవా కేంద్రంలోని డాక్టర్లు వివరాల ప్రకారం ఈ కేంద్రాని తరచూగా సందర్శించే వారిలో 4080 ఏళ్ల వారు ఎక్కువగా ఉంటున్నారని శ్రీనివాస్ పేర్కొన్నారు.

**1900 మందికి పైగా మధుమేహం 2700 మందికి పైగా రోగులకు హైపర్‌టెన్షన్ పరీక్షలు :** జిల్లా కేంద్రంలో అత్యధికంగా హైపర్‌టెన్షన్, జ్వరం, మధుమేహం లాంటి ఆరోగ్య సమస్యలకు వైద్య సాయం తీసుకుంటున్నార న్నారు. ఇప్పటివరకు ఈ సెంటర్‌లో1900 మందికి పైగా మధుమేహం పరీక్షలు 2700 మందికి పైగా రోగులకు హైపర్‌టెన్షన్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. స్టార్ హెల్త్ ప్రస్తుతం తమ సీఎస్ఆర్ పోర్ట్‌ఫోలియో కింద నిజా మాబాద్, ఖమ్మం ,కరీంనగర్, మహబూబ్‌నగర్‌లో మొత్తం నాలుగు ఆరోగ్య సేవా కేంద్రాలను నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రీజినల్ హెడ్ సురేష్, ఆరోగ్య సేవా కేంద్రం క్లినిక్ డాక్టర్ సాయిచరణ్, స్టార్ హెల్త్ ఇన్సూ రెన్స్ పీఆర్ఓ తేజస్వి పాల్గొన్నారు.

# వినాయక మంటపాలను దర్శించిన మానాల మోహన్‌రెడ్డి

ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్: వినాయక నవరాత్రులను పుర స్కరించుకుని మండలంలోని సికింద్రాపూర్, గోన్‌గొప్పుల తో పాటు భీమ్‌గల్‌లో వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మంటపాలను రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధతలో నవరాత్రులు నిర్వహించుకుని ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వ హించుకోవాలన్నారు. ఆయన వెంట స్వామి, సురేందర్, నాగేంద్రబాబు, సురేష్, గోపాల్‌నాయక్, సతీష్‌రెడ్డి, చిన్నారెడ్డి, చరణ్‌గౌడ్, శ్రావణ్, హరీష్ ఉన్నారు.

# గణపతి మండపాలకు తప్పని కోతుల బెడద

ప్రజా పక్షం/దిలావర్‌పూర్ :వినాయక చవితి సంద ర్భంగా మండలంలోని గ్రామాలల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలకు కోతుల బెడద తప్పడం లేదు. మండపాల పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న కోతులు భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గ్రామంలో తిరుగుతూ ఇండ్లలో చొరబడి తిండి పదార్థాలు ఇతర వస్తువులను ఎత్తుకెళ్లడం ప్రజల పైకి కరవడానికి రావడం జరుగుతున్నాయి.

# గర్భిణులు వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

ప్రజాపక్షం/నేరడిగొండ: గర్భిణులు గర్భం దాల్చినప్పటి నుంచి వెయ్యి రోజుల పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తల ప్రాముఖ్యతను తెలు సుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి సూచించారు. పోషణ్ అభియాన్ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం నేరడి గొండ, గుప్ప గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, చిన్నారుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం అన్న ప్రాసన సీమంతాలు, అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్, అంగన్‌వాడీ టీచర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు

## ఎస్‌పి అఖిల్ మహాజన్

ప్రజాపక్షం/ మావల: ఆదిలాబాద్ రూరల్ మండలం పొట్టంలొద్ది గ్రామ శివారు పొలాల్లో అక్రమంగా సాగు చేస్తున్న రూ.38.50 లక్షల విలువైన 358 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలి పారు. శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మెస్రం గంగారాం పటేల్ పొలంలో రూ.31.50 లక్షల విలువైన 315 మొక్కలు, మెస్రం నాగు పొలంలో రూ.7 లక్షల విలువైన 70 గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు పరారీలో ఉన్నా రని, వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేశామ న్నారు. గంజాయి సాగు చేసే రైతులకు ప్రభుత్వ పథకాలు అంద కుండా సిఫార్సు చేస్తామని, సమాచారమిచ్చిన వారికి నగదు బహు మతులు అందిస్తామని హెచ్చరించారు.

# పోషకాహారం ఆరోగ్యకరమైన సమాజానికి పునాది

ప్రజాపక్షం/ఆర్మూర్ : మండలంలోని కోమన్‌పల్లి గ్రామంలో అంగ న్‌వాడీ కేంద్రంలోని 9వ జాతీయ పోషణ మాసోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, మహిళలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అంగన్ వాడ సూపర్‌వైజర్ నీరజ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతూల్య ఆహారం ఎంతో అవసరమన్నారు. ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పండ్లు పాలు వంటి పోషకవిలువలు కలిగిన ఆహార పదార్థాలను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సర్పంచ్ కావ్య ప్రవీన్‌గౌడ్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అంగన్‌వాడీ కార్యక ర్తలు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, మహిళలు, అంగన్‌వాడీ టీచర్ ఉమారాణి, ఏఎన్ఎం బీరవ్వ, ఆశా కార్యకర్త శ్యామల, పంచాయతీ కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి పదవి కాలం పొడగించాలి

## రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసివినతి

ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొనసాగుతున్న ముప్ప గంగారెడ్డి పదవి కాలం పొడగించాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ యార్డు గుమాస్తా దడువాయి, ముఠా హమాలీ, చాట యూనియన్ నాయ కులు శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ పరిధిలో రైతు, కార్మికుల సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రస్తుత ఎఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డికి అపారమైన అనుభవమున్న నేపథ్యంలో ఆయన సేవ లను కొనసాగించాలని కోరారు. రైతులకు, వ్యాపారులకు ప్రయో జనం చేకూరాలంటే ఆయన పదవి కాలం పొడగించాలని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వందృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. కార్యక్రమంలో దడ్వాయి ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్, గుమాస్తా సంఘం అధ్యక్షుడు బాల ఆంజనేయులు, సెక్రటరీ గట్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ శివకుమార్, చాట సంఘం అనసూయ, గణేష్, మల్లె సంఘం వెంకట్రాము పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్ గోవర్ధన్‌కి సన్మానం

ప్రజాపక్షం/బోథ్ : ఆల్ ఇండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బి. గోవర్ధన్ ని బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సురేందర్ యాదవ్ మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న బి. గోవర్ధన్ కి జాతీయ స్థాయిలో కీలక బాధ్యత లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీడీ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.అనంతరం బి. గోవర్ధన్ గారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. బి.ఆర్.ఎస్ నాయకులు రమణ గౌడ్,రమణ చిలుకూరి,చిన్నయ్య కొండమహేందర్ పాటిల్,విద్యార్థి నాయకుడుకొత్తూరిప్రవీణ్,శైలేందర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బీసీ కులాల అలాయ్ బలాయ్ సభను విజయవంతం చేయండి

### నిర్మల్‌లో గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 20న (ఆదివారం) జరగనున్న వెంటాడే కలాలు వెనుకబడిన కులాలు పుస్తక రజతోత్సవ సభ మరియు బీసీ కులాల అలాయి బలాయి సభను విజయవంతం చేయాలని నిర్మల్ జిల్లా బీసీ రచయితల సమాఖ్య పిలుపునిచ్చింది. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహ ఆవరణలో ఈ సభకు సంబంధించిన గోడపత్రికను (పోస్టర్) నాయకులు ఘనంగా ఆవిష్కరించారు.బీసీ అస్తిత్వానికి దిక్సూచి వెంటాడే కలాలు వెనుకబడిన కులాలు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వెంటాడే కలాలు వెనుకబడిన కులాలు పుస్తకం తెలుగు సాహిత్యంలో బీసీ అస్తిత్వవాద కవిత్వానికి దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. ఇది కేవలం కవితా సంకలనం మాత్రమే కాదని, అణచివేతకు గురైన బీసీ సమాజం తమ హక్కులు,అస్తిత్వం కోసం ప్రశ్నించడం ప్రారంభించిన చారిత్రక దశకు ప్రతీక అని కొనియాడారు.ప్రముఖ కవి,రచయిత జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో 2001లో వెలువడిన ఈ సంకలనంలో 23 మందికి పైగా కవులు తమ పదునైన కవిత్వంతో భాగస్వాములయ్యారని గుర్తుచేశారు. బీసీల కుల వృత్తులు, వారి సామాజిక జీవనంలోని వైరుధ్యాలు, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను కవిత్వ ధిక్కారంతో నిలదీస్తూ, జ్యోతిరావు పూలే ఆలోచనలను ప్రతిబింబించేలా ఈ సంకలనం వచ్చిందన్నారు.హైదరాబాద్‌లో జరగబోయే ఈ అలాయి బలాయి సభకు బీసీ కవులు, రచయితలు, మేధావులు,బుద్ధిజీవులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బీసీ రచయితల సమాఖ్య కార్యవర్గ నాయకులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, నేరెళ్ళ హనుమంతు, తొడిశెట్టి పరమేశ్వర్, కామారపు జగదీశ్వర్,కత్రోజు అశోక్ చారి,పోలీస్ భీమేష్,కుమ్మరి నాగారం,తిప్రస్ సంతోష్,తదితరులు పాల్గొన్నారు.



## జీఓనెం.3 రద్దుపై అసెంబ్లీలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గళం

### గిరిజన హక్కులు, 75శాతం పోలీస్ ఉద్యోగాల పునరుద్ధరణకు డిమాండ్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : తెలంగాణ శాసనసభలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ జీఓనెం.3 రద్దు అంశాన్ని గిరిజనుల తరపున బలంగా ప్రస్తావించారు. జీఓనెం.3 కేవలం ఉద్యోగాలు,విద్యకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, షెడ్యూల్డ్ ప్రాంతాల పరిధిలో గిరిజనుల ప్రయోజనాలకు సంబంధించిన మరిన్ని ప్రత్యేక నిబంధనలు ఉన్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు.జీఓనెం.3తో పాటు ఇతర నిబంధనలు,సుమారు 29 రకాల జీఓలు రద్దు కావడంతో గిరిజన ప్రాంతాల ప్రజల హక్కులు,అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.గిరిజన యువతకు 75% పోలీస్ ఉద్యోగాలు కల్పించాలిషెడ్యూల్డ్ ప్రాంతాల స్థానిక గిరిజన యువతకు ఉద్యోగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



ముఖ్యంగా పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో గిరిజన ప్రాంతాల యువతకు 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.ఆంధ్రప్రదేశ్‌లో ఆదివాసీ యువతకు 75 శాతం పోలీస్ ఉద్యోగాల అవకాశం కల్పించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తెలంగాణలోనూ అదే విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు.సమస్యల శాశ్వత పరిష్కారానికి డిమాండ్‌గిరిజన ప్రాంతాల్లో ఎదురవుతున్న ఫారెస్ట్, రెవెన్యూ వివాదాలు, విద్యుత్ స్తంభాల మార్పిడి, పారిశుద్ధ్యం,రెవెన్యూ సర్టిఫికెట్ల జారీ వంటి సమస్యలను ఎమ్మెల్యే సభ దృష్టికి తెచ్చారు.మౌలిక సౌకర్యాలు,హక్కులు,ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గ్రామ పంచాయతీల్లో ఎంపిఓ గోవర్ధన్ ఆకస్మిక తనిఖీలు

### రికార్డులు, శానిటేషన్ పరిశీలన

ప్రజాపక్షం/సోన్ : మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల పరిపాలనను మరింత వేగవంతం చేయడం మరియు పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంలో భాగంగా మండల పంచాయతీ అధికారి (ఎంపిఓ) గోవర్ధన్ పలు గ్రామాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.సోన్ మండలంలోని కడ్తాల్ ,గంజాల్,మాదాపూర్ మరియు సోన్ గ్రామ పంచాయతీలను ఆయన ఆకస్మికంగా సందర్శించి,ఆయా కార్యాలయాల్లోని ముఖ్యమైన పరిపాలనా రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరిపాలన పారదర్శకంగా ఉండాలని,అన్ని నివేదికలను ఎప్పటికప్పుడు పక్కాగా నమోదు చేయాలని ఆయన పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న శానిటేషన్ పనులను ఎంపీఓ నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైనేజీల శుభ్రత, చెత్త సేకరణ తీరును సమీక్షించి,వర్షాకాల నేపథ్యంలో ఎలాంటి వ్యాధులు వ్యాపించకుండా నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు.



అనంతరం గంజాల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సోక్ పిట్ (ఇకుడు గుంత) మరియు బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్‌ను సందర్శించి,భూగర్భ జలాల పెంపునకు చేపట్టిన నీటి సంరక్షణ చర్యలను పరిశీలించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో కడ్తాల్ సర్పంచ్ రాము, గంజాల్ సర్పంచ్ వెంకటరమణలతో పాటు పంచాయతీ కార్యదర్శులు సుమయ్య,రాణి వర్మ, జయలక్ష్మీ ,నగేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ఎంపీఓ ఈ సందర్భంగా కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సురక్షిత తాగునీటి సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఓ. (ఆర్ఓ) వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. తాను చదువుకున్న మాతృ కళాశాలపై ఉన్న అభిమానంతో, విద్యార్థుల ఆరోగ్యకరమైన తాగునీటి అవసరాలను తీర్చేందుకు పూర్వ విద్యార్థి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ మరియు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఇ. ముత్యం రెడ్డి రూ. 1,25,000 విలువగల ఈ ఆర్.ఓ. వాటర్ ప్లాంట్‌ను విరాళంగా అందజేశారు.మాతృ కళాశాల అభివృద్ధిలో భాగస్వామిని కావడం సంతోషకరం:ఈ సందర్భంగా దాత శ్రీ ఇ. ముత్యం రెడ్డి మాట్లాడుతూ నేను విద్యనభ్యసించిన కళాశాల అభివృద్ధిలో భాగస్వామిని కావడం ఎంతో గర్వంగా, సంతోషంగా ఉంది. విద్యార్థులకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశాను.నాలాంటి పూర్వ విద్యార్థులందరూ తమ తమ స్థాయిలో కళాశాల ప్రగతికి, నేటి తరవిద్యార్థుల సంక్షేమానికి తమవంతు సహకారం అందించడానికి ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు.పూర్వ విద్యార్థులకు స్ఫూర్తిదాయకం:కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫె



సర్ ఎం. సుధాకర్ మాట్లాడుతూ... ఉన్నత ఉద్యోగంలో స్థిరపడి కూడా తాను చదువుకున్న కళాశాలను మరచిపోకుండా రూ. 1.25 లక్షల విలువైన వాటర్ ప్లాంట్‌ను విరాళంగా అందించిన ముత్యం రెడ్డి ఉదారత అభినందనీయమన్నారు. ఆయన చూపిన చొరవ ఇతర పూర్వ విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొంటూ కళాశాల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యు.గంగాధర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఎ.) నాగ శ్రీనివాస్, డాక్టర్ సూర్య సాగర్, డాక్టర్ పి.జి. రెడ్డి, కట్టా రమేష్ రెడ్డి, కుంటా శ్రీహరి,డాక్టర్ తోకల శ్రీనివాస్,సుభాష్, డాక్టర్ రజితలతో పాటు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి బిజెపి నాయకులు

ప్రజాపక్షం/బోథ్ : ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న పూదూరు రాకేష్ రెడ్డి, రోహిత్ బోథ్ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం బీజేపీకి చెందిన సీనియర్ నాయకులు పూదూరు రాకేష్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి రోహిత్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో వారు గులాబీ కండువా కప్పుకున్నారు.రాకేష్ రెడ్డి తో పాటు నాయకులు ముత్యం,సురేష్,సబీన్,చిన్ను, క్రాంతి, శ్రావణ్, రాహుల్,సతీష్,ధీరజ్ లతో పాటు 100 మంది పలువురు యువకులు ఉన్నారు.బీజేపీకి చెందిన సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం బోథ్ నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు నిదర్శనం.గులాబీ జెండా కిందికి వచ్చే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తాం.పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై మరింత గట్టిగా పోరాడుతాం" అని అనిల్ జాదవ్ అన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్యార్థులకు ఆట, పాటలతో బోధించాలి

### జిల్లా విద్యాశాఖాధికారి డా. దర్శనం భోజన్న

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : చిన్నారుల సర్వాంగీణ వికాసానికి పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకమని, ఉపాధ్యాయులు ఆటలు, పాటలతో కూడిన ఆసక్తికరమైన పద్ధతుల్లో బోధన అందిస్తూ విద్యార్థుల మానసిక అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఒ) డా. దర్శనం భోజన్న పిలుపునిచ్చారు.ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్లకు జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆయన శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి,శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదును మరింత పెంచేందుకు ఇన్స్ట్రక్టర్లు కృషి చేయాలన్నారు.ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలోనే ప్రీప్రైమరీ విద్యార్థుల నమోదులో నిర్మల్ జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. జిల్లాను రాష్ట్రంలోనే ముందంజలో ఉంచుతూ, పూర్వ ప్రాథమిక విద్యను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ఇన్స్ట్రక్టర్ల సేవా నిరతిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.చిన్నారులకు ప్రాథమిక స్థాయిలోనే చదువుపై ఆసక్తి కలిగేలా నాణ్యమైన విద్యను అందించాలని, పాఠశాలల పట్ల వారికి అనుకూల వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.రిసోర్స్ పర్సన్లు గోపాల్, ప్రవీణ్‌లతో పాటు పలువురు ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

## పంటల నమోదు తప్పనిసరి వ్యవసాయ అధికారి గిరిరాజ్

ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని పవర్ గా గ్రామంలో వ్యవసాయ అధికారి గిరి రాజ్ పంటలు నమోదు చేసుకోవాలని తెలిపారు.అవర్గా గ్రామంలోని పంటలను పరిశీలిస్తూ రైతులు తమ పంట పొలాల వివరాలు వీలైనంత త్వరగా నమోదు చేసుకోవాలని సూచించారు.సకాలంలో నమోదు చేసుకోవడం వల్ల భవిష్యత్తులో వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేటప్పుడు ప్రభుత్వ మద్దతు ధర,ఇతర సేవలు సులభంగా అందుతాయని తెలుపుతూ పంటల వివరాలు ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మౌనిక,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ కళాకారులను ఆదరించాలి

ప్రజాపక్షం /నిర్మల్ టౌన్ : స్థానిక కళాకారులను ప్రోత్సహించి వారికి అవకాశాలు కల్పించాలని 'కాగితపు పడవలు' చిత్రంలో నటించిన స్థానిక కళాకారులు కోరారు.శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో వారు మాట్లాడుతూ తుకారం సారథ్యంలో నిర్మించబడ్డ కాగితపు పడవలు సినిమాను నిర్మల్ పరిసర ప్రాంతాల్లోనే చిత్రీకరించడంతో పాటు, స్థానిక కళాకారులకు కూడా అవకాశం కల్పించారని తెలిపారు. కొత్త ప్రతిభను ప్రోత్సహిస్తూ.. స్థానిక నటీనటులకు సినిమాలో అవకాశాలు ఇవ్వడం అభినందనీయమన్నారు.స్థానిక ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ ఉన్న కళాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు లభిస్తే మరింత రాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నిర్మల్‌లోని తిరుమల థియేటర్‌లో శుక్రవారం 'కాగితపు పడవలు' సినిమా విడుదలైందని, ప్రజలు థియేటర్‌కు వెళ్లి సినిమాను వీక్షించి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.ఇందులో కళాకారులు జబర్దస్త్ పులిపి మోహన్ రావు,రాజన్న,లక్ష్మీ కాంత్,గంగా ప్రసాద్,జి. రాకేష్,చిన్నయ్య,అట్కోళ్ల సాయి రెడ్డి,భీమయ్య,తదితరులు ఉన్నారు.

## నషాముక్త భారత్ నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలి

ప్రజాపక్షం/బోథ్ : బోథ్ వాగ్దేవి కళాశాలఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నషాముక్త భారత్‌కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగావిద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు,ఆరోగ్యంపై వాటి ప్రభావం, కుటుంబం సమాజంపైపడేదుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి,ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరంకళాశాలవిద్యార్థులందరితో "నషాముక్త భారత్"ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలను వినియోగించబోమని,ఇతరులను కూడా వాటికి దూరంగా ఉండేలాఅవగాహనకల్పిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.కళాశాల యాజమాన్య సభ్యులు కే. పోశెట్టి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు రాజేశ్వర్,హరీష్, మల్లిక,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో ప్యానెల్ తనిఖీ బృందం సందర్శన

### టీమ్ లీడర్ కె. నారాయణ

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీమ్ లీడర్ కె. నారాయణ అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని ఎల్లూర్, కొమ్ముగూడ, పెంచికలపేట్ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలను తనిఖీ బృందం శుక్రవారం సందర్శించింది. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యా ప్రగతికి తోడ్పడాలని, ఎఫ్ఎల్ఎన్ రెమిడియేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తనిఖీ బృందం సభ్యులు సయిాద్ ఫైజల్ అహ్మద్, డి. ప్రశాంత్ కుమార్, సిఆర్పి శ్యాంసుందర్, ఉపాధ్యాయులు సాయిదివ్య, తిరుమల, మల్లేష్, అయేషా పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికే ప్రాధాన్యం

### ఐఎన్టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు సీలం



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సమస్యల పరిష్కారానికి సేవకుడిగా నిరంతరం కృషి చేస్తానని ఐఎన్టియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ నూతన ఉపాధ్యక్షుడు సీలం చిన్నయ్య స్పష్టం చేశారు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిపై పిట్ కార్యదర్శి ఓరం జగన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన పరిచయ కార్యక్రమం జరిగింది.అనంతరం చిన్నయ్య మాట్లాడుతూ కార్మికుల ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు, వైద్య సమస్యలను యాజమాన్యంతో చర్చించి పరిష్కరిస్తానన్నారు. ఐఎన్టియుసి కేంద్ర నాయకులు జెట్టి శంకర్ రావు, కలవేని శ్యామ్, జీవన్ జోయల్, మహేష్, రమేష్, లక్ష్మ ణ్, తిరుపతి, శ్రీనివాస్, తిరుమల పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలు పెంచడానికే మోడల్ యునైటెడ్ నేషన్స్

**ప్రజాపక్షం / జన్నారం :** విద్యార్థుల్లో అంతర్జాతీయ అంశాలపై అవగాహన, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికే మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం దోహదపడుతుందని స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జన్నారంలోని స్లేట్ సిబిఎస్ఇ, హైస్కూల్ ఆధ్వర్యంలో మాక్ అసెంబ్లీ కార్యక్రమం ఘనంగా జరిగింది. అంతర్జాతీయ సమస్యలు, శాంతి, భద్రత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇలాంటి శిక్షణ ఇవ్వడం అభినందనీయమని ముఖ్య అతిథి, విశ్రాంత డిప్యూటీ కమిషనర్ యుగంధర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర కళావతి, స్లేట్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు సుభాష్ రెడ్డి, ప్రిన్సిపాల్లు శిరీన్ ఖాన్, ప్రియా శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన



**ప్రజాపక్షం /మంచిర్యాల టౌన్ :** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనణనలో ఓబిసి కాలం పెట్టి కులానికి ఒక యూనిక్ కోడ్ పెట్టాలని డిమాండ్ చేస్తు జాతీయ బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఐబి చౌరస్తాలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఐబి చౌరస్తాలో బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, జనగణన పట్టికలో 34 కాలమ్స్ ఉండగా ఓబిసి కాలం చేస్తే అదనంగా ఇంకొక్క కాలం మాత్రమే చేరుతుందని అన్నారు. ఒక్క కాలం పెట్టడానికి అంగీకరించిన కేంద్ర ప్రభుత్వం దేశంలోని 85 కోట్ల మంది బిసిలను ఎలా అభివృద్ధి చేస్తుందని ప్రశ్నించారు. జనగణనలో కుల గణన భాగం చేస్తే బిసిలకు విద్యా, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థలలో ప్రభుత్వం కొనసాగుతున్న రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందని కేంద్ర పాలకులు భావిస్తున్నారని పేర్కొన్నారు. చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ ముందు వస్తుందోననే భయంతో కేంద్రం కులాల వారి జనగణనకు వెనుకాడుతుందని భావిస్తున్న బిసి కులాలకు ఇవ్వాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వకుండా ఎన్ని రోజులు దాటవేస్తారని ప్రశ్నించారు.

## 31 లక్షలతో ఆకట్టుకున్న వైశ్యసంఘాల కరెన్సీ గణనాథుడు



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల పట్టణ ఆర్య వైశ్య సంఘం, యువజన ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘాలు సంయుక్తంగా అట్టహాసంగా ఏర్పాటు చేసిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన వివిధ కరెన్సీతో తయారు చేసిన లక్ష్మి గణనాథుడు అందరిని ఆకట్టుకుంది. మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయ కాలక్షేప మండపంలో వైశ్య సంఘాల ఆధ్వర్యంలో రోజుకో తీరుగా గణనాథుని ముస్తాబు చేసి రకరకాల పూజా కార్యక్రమాలు చేపట్టుతుండటంతో పెద్ద ఎత్తున భక్తులు వివిధ ప్రాంతాల నుండి దర్శించుకునేందుకు విచ్చేస్తున్నారు. రోజు రోజుకు వైశ్య సంఘాల గణనాథున్ని గణేష్ మహల్లో ఈ సంవత్సరం ప్రత్యేకంగా తయారు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగాల విగ్రహాలు అందరిని ఆకర్షిస్తున్నాయి. శుక్రవారం ఉదయం పెద్ద ఎత్తున మహిళలు కుంకుమపూజలను నిర్వహించారు.

## జిఎం ఎస్టేట్స్ గోపాలరాజుకు ఘన సత్కారం



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణలో కీలకమైన ఎస్టేట్స్ విభాగాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఆకాంక్షించారు. జిఎం ఎస్టేట్స్ కార్పొరేట్ గా బాధ్యతలు స్వీకరించిన జిఎస్. గోపాలరాజు శుక్రవారం తొలిసారిగా శ్రీరాంపూర్ ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా అధికారులు, విభాగాల అధిపతుల సమక్షంలో జిఎం శ్రీనివాస్ ఆయనకు పూలమొక్క అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. పదోన్నతి పొందినందుకు శుభాకాంక్షలు తెలిపారు. గోపాలరాజు తన అపార అనుభవం, నిబద్ధతతో విధుల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి సంస్థ ప్రగతికి పాటుపడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం కృష్ణ ప్రసాద్, ఏజిఎం ఫైనాన్స్ శ్రీధర్, డిజిఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, డిజిఎం ఐఈడీ రాజన్న, డిజిఎం ఫారెస్ట్ హరినారాయణ, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి , పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఏరియా సర్వేయర్ నర్సింగ్ రావు, లా ఆఫీసర్ మల్లేష్, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జీవామృతంతో నేల ఆరోగ్యం మెరుగు

### సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రసాద్




**ప్రజాపక్షం / మందమర్రి :** స్థానికంగా లభించే సహజ వనరులతో తక్కువ ఖర్చుతో జీవామృతం తయారు చేసుకొని నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ తెలిపారు. మందమర్రి మండలంలోని ఆదిల్పేట గ్రామంలో శుక్రవారం రైతు కొట్రంగి శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో జీవామృతం తయారీపై క్షేత్ర స్థాయి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 లీటర్ల నీటిలో 10 కిలోల దేశీ ఆవు పేడ, 5 నుంచి 10 లీటర్ల ఆవు మూత్రం, 2 కిలోల బెల్లం, 2 కిలోల శనగపిండి, పిడికెడు ఆరోగ్యకరమైన మట్టి కలిపి 48 గంటలు కిణ్వ ప్రక్రియ చేయాలని వివరించారు. జీవామృతం వల్ల నేలలో సూక్ష్మ జీవుల సంఖ్య పెరిగి పంటలకు పోషకాలు అందుతాయని, వేర్లు బలంగా ఎదుగుతాయని పేర్కొన్నారు. రైతులు సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం రైతు శ్రీనివాస్ సేంద్రీయ సాగు అనుభవాలను పంచుకున్నారు.

## చెత్తను వేరు చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

**ప్రజాపక్షం / కౌటాల :** ప్రతి ఇంటి నుంచి వెలువడే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పంచాయతీ కార్మికులకు అందిస్తే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని గ్రామ సర్పంచ్ సూచించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కౌటాల గ్రామపంచాయతీ పరిధిలోని శివలింగాపూర్ ప్రాంతంలో శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రజలంతా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యుడు అనిల్, ఐసిడిఎస్ సూపర్వైజర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ పాల్గొన్నారు.

## 21న కౌటాల పశువుల సంత రద్దు

**ప్రజాపక్షం / కౌటాల :** వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీ సోమవారం కౌటాల పశువుల సంతను నిలుపుదల చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ నక్క శంకర్, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ తెలిపారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 21వ తేదీన సంత నిర్వహణతో పాటు పశువుల కొనుగోళ్లు, అమ్మకాలు పూర్తిగా నిలిపివేయాలని స్పష్టం చేశారు.

## కొత్తపేట గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం / జన్నారం :** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జన్నారం మండలం కొత్తపేట గ్రామంలో శుక్రవారం మండల ఇన్చార్జి కొండుకూరి ప్రభుదాస్ మాదిగ, మండల అధ్యక్షుడు గొనె ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు.మండల అధికార ప్రతినిధి కొండుకూరి ప్రశాంత్ మాదిగ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడిగా సోహెల్ షా నియామకం

**ప్రజాపక్షం / జన్నారం :** విద్యార్థి విభాగంలో చేసిన సేవలను గుర్తించి ఎన్ఎస్యుఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సోహెల్ షాను నాయకులు ఘనంగా సన్మానించారు. జన్నారం మండల కేంద్రంలో శుక్రవారం ఆయనకు శాలువా కప్పి అభినందించారు. జన్నారం ఎఎంసి వైస్ చైర్మన్ సయ్యద్ ఫసీ ఉల్లా, నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్, నాయకులు రియాజుద్దీన్, మోసిన్ షాఖాన్, ఎం.ఎ. రజాక్, గంగన్న యాదవ్, నర్సింగరావు,ఎండి. శంషోద్దీన్ పాల్గొన్నారు.

## శాంతియుతంగా నిమజ్జనం జరుపుకోవాలి

**ప్రజాపక్షం / కౌటాల :** వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కౌటాల ఎస్ఐ సతీశ్ సూచించారు. వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని కౌటాల మండల కేంద్రంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూగర్భ జల సంరక్షణ పనులు ఆదర్శం

**ప్రజాపక్షం / జైపూర్ :** భూగర్భ జల సంరక్షణ కోసం చేపట్టిన పనులు ఆదర్శంగా ఉన్నాయని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు శాస్త్రవేత్త రాంబాబు కొనియాడారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంపిడిఒ శ్రీపతి బాపురావు, సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్, ఉప సర్పంచ్ ఎల్కటూరి శివ, ఎపిడి శ్రీనివాస్, ఎపిఒ బాలయ్య, ఇసి రాజమౌళి, ఎపిడి సదానందం, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, సాంకేతిక సహాయకుడు తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్ పాల్గొన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం / జైపూర్ :** చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవని సిఐ నవీన్ కుమార్ హెచ్చరించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జైపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని వేలాల గ్రామంలో శుక్రవారం ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలు, శోభాయాత్ర శాంతియుత వాతావరణంలో జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్లో చికిత్స పొందుతున్న మహ్మద్ రిజ్వాన్కు మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్రావు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రిజ్వాన్ కుటుంబ సభ్యులకు చికిత్స కోసం రెండు లక్షల ఐదు వేల రూపాయల విలువ గల ఎల్ఓసిని శుక్రవారం అందజేశారు.

## సీలింగ్ భూమిలో ఫామ్ హౌస్ నిర్మాణం నిలిపివేయాలి

**ప్రజాపక్షం / నస్పూర్ :** మందమర్రి శివారులోని సర్వే నంబర్ 347/2 లో గల మూడు ఎకరాల ఇరవై గుంటల సీలింగ్ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, అక్కడ జరుగుతున్న అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని టివిజెఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. గతంలో ఈ భూమిని ప్రభుత్వం భూనేని రాజుకు కేటాయించిందని, ఆయన మృతి తర్వాత వారసులు లేకపోవడంతో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. దీనిపై గతంలో మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీ విడుదల

**ప్రజాపక్షం/ధర్మపురి :** మాదిగల మూల వారసత్వం,ఆది జాంబవంతుడు, మాతంగి,అరుంధతి దేవి గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేస్తూ "ఈ భూమి బిడ్డలం – ఆది జాంబవంతుని వారసులం" అనే ఫ్లెక్సీని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెందోలి శ్రీనివాస్ శుక్రవారం ధర్మపురిలో విడుదల చేశారు. మండలంలోని దళితవాడల్లోని వినాయక మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని శ్రీనివాస్ కోరారు.సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిగెట్–2026లో జ్యోతిబా ఫూలే విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ధర్మపురి :** సిపిగెట్–2026 ప్రవేశ పరీక్షలో ధర్మపురి పట్టణంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి వివిధ విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సులకు సీట్లు సాధించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఎం.ఎస్సీ జువాలజీ కోర్సులో బేతి జీవన్ సీటు సాధించగా కాకతీయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఎం.కాం విభాగంలో వై. శివ ప్రసాద్, దయ్యాల యోగేశ్వర్, దొనకొండ రవితేజ,ఎం.ఎస్సీ మ్యాథమెటిక్స్‌లో రావుపాటి జగదీష్, ఎం.ఏ. పొలిటికల్ సైన్స్,ఎం.ఏ. ఎకనామిక్స్‌లో గడ్డం ప్రవీణ్ పీజీ సీట్లు పొందారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

## వాలీబాల్ క్రీడాలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు మొదటి బహుమతి

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** శుక్రవారం రోజున అప్పన్నపేటలో జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడలో గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన చూపారు.విద్యార్థులు కే గౌతం,8వ తరగతి అండర్ 14 వాలీబాల్ మొదటి స్థానం, అండర్ 17 జి ప్రభాస్ 9వ తరగతి మొదటి స్థానం గెలుపొంది పెద్దపెల్లి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు.కరస్పాండెంట్ రజనీ దేవి,ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయులు అజయ్ కుమార్,మహేందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చిలుముల రాజయ్యకు ఘన నివాళులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సిపిఐ లెనిన్ నగర్ శాఖ మాజీ కార్యదర్శి కామ్రేడ్ చిలుముల రాజయ్య ఆకస్మాత్తుగా చనిపోవడం బాధాకరమైన విషయమని సిపిఐ శ్రేణులు ఒక ప్రకటనలోతెలిపారు.చనిపోయిన రాజయ్య పార్థివదేశదేహాన్ని సందర్శించి పార్థివ దేహం పై పార్టీ అరుణ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజయ్య మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. లెనిన్ నగర్ శాఖ లో పార్టీ నిర్మాణానికి విశేషంగా కృషి చేశాడని నాలుగు దశాబ్దాలుగా ఒకే జెండా కింద ఉండి పార్టీ కి సేవలు అందించడం గొప్ప విషయం అని కొనియాడారు.

## వార్డు ప్రజల సమస్యలు తీర్చేందుకు నిరంతరం కృషి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పెద్దపెల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు సహకారంతో నిరంతరం కృషి చేయడం జరుగుతుందని సుల్తానాబాద్ పట్టణంలోని ఐదవ వార్డు కౌన్సిలర్ గరిగే శోభారాణి శ్రీనివాస్ అన్నారు.సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డ్ ఇందిరా నగర్ లో ప్రజలు లో వోల్టేజ్ విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని గమనించిన వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి పాత ట్రాన్స్ఫర్ తొలగించి నూతన ట్రాన్స్ఫర్ అన్ని ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కారానికి సహకరించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావుకు,మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధా కృష్ణ కు ,విద్యుత్ శాఖ ఏఈ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిగే శ్రీనివాస్,కుమార్ కిషోర్,చేపూరి రవీందర్ గౌడ్,డాక్టర్ తాహేర్,వేణు,దేవేందర్,విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కమిషనరేట్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు జరుపుకుంటున్నారని, అందరి పనులు విఘ్నాలు లేకుండా పూర్తి కావాలని గణపతిని ప్రార్థించానన్నారు. మండప నిర్వాహకులు, యువత పోలీసు సూచనలు పాటించడం అభినందనీయమని, నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని సీపీ స్వయంగా చేపట్టారు. అనంతరం డప్పు వాయిద్యాలు, కోలాటాలు, ఆటపాటల మధ్య గణనాథుని శోభాయాత్రగా తీసుకెళ్లి గోదావరినదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె.శ్రీనివాస్, ఏసీపీలు నాగేంద్రగౌడ్, శ్రీనివాస్, ఆర్.ఐ.లు, పోలీసు అధికారుల సంఘం నాయకులు నవీన్, తిరుపతి, సీపీవో, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోనే విద్యాశాఖ కార్యక్రమాలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యాశాఖకు సంబంధించిన అధికారిక కార్యక్రమాలను మండల కేంద్రంలో నిర్వహించకపోవడం సమంజసం కాదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం ఆయన 'ప్రజాపక్షం' విలేకరితో మాట్లాడుతూ.. విద్యాశాఖ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇటీవల నిర్వహించిన అండర్14 క్రీడా పోటీలను మండల కేంద్రంలో కాకుండా, మండల కేంద్రానికి సుమారుఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ధర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించడం సరికాదన్నారు.అలాగే శుక్రవారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని కూడా అదే పాఠశాలలో నిర్వహించారని



ఆయన గుర్తుచేశారు. మండల కేంద్రానికి దూరంగా ఇలాంటి కార్యక్రమాలు పెట్టడం వల్ల ముత్తారం,ఓడేడ్, అడవి శ్రీరాంపూర్, పారుపల్లి తోపాటు తదితర గ్రామాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రయాణ పరంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.అందరికీ రవాణా సదుపాయాలు అందుబాటులో ఉండేలా భవిష్యత్తులో విద్యాశాఖ కార్యక్రమాలన్నింటినీ తప్పనిసరిగా మండల కేంద్రంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## జిల్లెల్లపల్లిలో స్వచ్ఛతా హి సేవా ప్రచారం ప్రారంభం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం జిల్లెల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛతా హి సేవా 2026 ప్రచార కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం ప్రారంభించారు.ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న ఈ సేవలకు సంబంధించిన గోడపత్రికను ముత్తారం గ్రామ పంచాయతీ ప్రతినిధులు, అధికారులతో కలిసి కార్యాలయంలో ఆవిష్కరించారు.గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నేడు శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి మండలంలోని గ్రామ సర్పంచ్‌లు,మండల స్థాయి అధికారులు అందరూ సకాలంలో హాజరై,ఎజెండా అంశాలపై చర్చించి విజయవంతం చేయాలని ఎంపీడీఓ కోరారు.

## ఘనంగా రేకల్దేవ్ పల్లిలో పోషణ అభియాన్ వేడుకలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్/ఎలిగేడు :** ఎలిగేడు మండలంలోని రేకల్దేవ్ పల్లి అంగన్వాడి కేంద్రం లో పోషణ్ అభియాన్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.చిన్నారులకు అక్షరాభ్యసం, నిర్వహించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల పరిధిలోని దర్యాపూర్ గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాపెల్లి రాజయ్య పలువురు స్థానిక రాజకీయ,ప్రజా ప్రతినిధులు,ముఖ్య నేతలు హాజరయ్యారు.విద్యా రంగానికి ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను కొనియాడుతూ,విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డి. లక్ష్మి రాజం,సంతోష్ కుమార్,స్వప్న, మల్లయ్య,సత్తయ్య,పి. సూర్యప్రకాష్,టి.మల్లయ్య,టి.రజిత,పి. స్వర్ణలత,ఇ. లక్ష్మణ్,పి.తిరుపతి,జె.వెంకటేష్,డి.మమత,టి.రాధిక ఉపాధ్యాయులను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నారులకు అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు,వారి ఆరోగ్యం, పోషణ,సమగ్ర అభివృద్ధిపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిలువేరి జ్యోతి లక్ష్మణ్, ఉపసర్పంచ్ దొంతుల రాకేష్ ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారుల భవిష్యత్తుకు విద్య ఎంతో కీలకమని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలలో విద్యాభ్యాసానికి పునాది వేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని సహస్ర అపార్ట్‌మెంట్‌లో శ్రీ లక్ష్మి గణపతికి కుంకుమార్చన,కనకాభిషేకం,పంచామృతాభిషేకం నిర్వహించారు. కుంకుమార్చన సందర్భంగా లక్ష్మి దేవిని ప్రత్యేకంగా అలంకరించి, విఘ్నేశ్వరుడికి అభిషేకాలు చేశారు.మహిళలు, పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు.మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఆల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ

ప్రజాపక్షం /మల్లాపూర్ : **మండల కేంద్రంలోని ఆల్ ఫ్రెండ్స్ యూత్** ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆల్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సందీప్,కన్నయ్య ,మహిళా భక్తురాలు పాల్గొన్నారు.

## రాఘవపేటలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** రావు పేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థి విద్యార్థులకు ప్రభుత్వం అందించే దుస్తులను గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ చేతులమీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. విద్యార్థి దశలోని లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్,ఉపసర్పంచ్ నరసయ్య, ఉపాధ్యాయుడు రమణ శేఖర్,నరేష్ ,మధు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## గొర్రెపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మల్లాపూర్ శ్రీ కనక సోమేశ్వర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొర్రెపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు.కాగా ఈ శిబిరానికి 100 మంది హాజరుకాగా రేకుర్తి కంటి వైద్యులచే పరీక్షలు నిర్వహించి మందుల అందించి 40 మందిని ఆపరేషన్ నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. సర్పంచ్ వెంకట్ రెడ్డి,అధ్యక్షుడు తిరుపతి, సెక్రటరీ మండస్వామి, కోశాధికారి కళ్లెం నాగిరెడ్డి,పంచాయతీ పాలకవర్గ సభ్యులు,ఉన్నారు.

## ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తదానం

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ఆపదలో ఉన్న వ్యక్తి కి రక్తదానం చేసిన ఇద్దరు వ్యక్తులు మానవత్వాన్ని చాటుకున్నారు.బుగ్గారం మండలానికి చెందిన మల్లేశం అనే వ్యక్తి కి ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరమైంది.దీంతో ఆయన బంధువులు రక్తం కావాలని వివిధ వాట్సాప్ గ్రూపుల్లో సమాచారం పెట్టారు.రక్తదానం చేసి ఓ ప్రాణానికి అండగా నిలిచిన జైలర్ ఎస్. మొగులేష్, కే. సంతోష్‌లను పలువురు అభినందించారు.ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని వారు తెలిపారు.

## రైతులకు గోల్డ్ లోన్ సేవలు ప్రారంభం

**ప్రజాపక్షం /రాయికల్ :** రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో గోల్డ్ లోన్, లాకర్ సదుపాయాలను శుక్రవారం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ సూచనల మేరకు సంఘ పరిధిలోని రైతులకు బంగారు ఆభరణాల తాకట్టుపై ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు.కేడీసీసీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ మనోజ్ కుమార్, సంఘ కార్యదర్శి ఉపేందర్ రావు,సంఘ సభ్యులు రామిరెడ్డి,గంగాధర్,చంద్రకళ, బక్కయ్య,సంఘ సిబ్బంది సురేష్,గంగాధర్,నాగరాజుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**ప్రజాపక్షం/ధర్మపురి :** విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు ధర్మపురి పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రూ.8 వేల విలువైన క్రీడా శిక్షణ సామాగ్రిని పంపిణీ చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ఏర్పాటు చేసిన క్రీడా సామాగ్రిని శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్ విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచి, క్రీడా రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు సహకరిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కళాశాల సిబ్బంది,విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జగదీష్, ఫిజికల్ డైరెక్టర్ వేణు, కాంగ్రెస్ నాయకులు బొంగరాల వాసు,కాశెట్టి రాము,కాశెట్టి భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

